In connection with the above, Notice is hereby given, once again, to the said Obligor(s) /Legal Heir(s)/Legal Representative(s) to pay to TCHFL, within 60 days from the date of the respective Notice/s, the amount indicated herein below against their respective names, together with further interest as detailed below from the respective dates mentioned below in column (d) till the date of payment and / or realisation, read with the loan agreement and other documents/writings, if any, executed by the said Obligor(s). As security for due repayment of the loan, the following Secured Asset(s) have been mortgaged to TCHFL by the said Obligor(s) respectively.

Sr. No	Loan Account No.	Name of Obligor(s)/Legal Heir(s)/Legal Representative(s)	Total Outstanding Dues (Rs.) as on below date*	Date of Demand Notice and Date of NPA
1	TCHHF04990001 00096108 & TCHIN04530001 00147335	Mr Pasupuleti Kiran Kumar (Borrower) Mrs K Laxmi (Co borrower) Mrs Pasupuleti Ramalaxmi (Co borrower) M/s Gatebook (Co borrower)	As on 07-09-2026 an amount of Rs. 56,10,106/- (Rupees Fifty Six Lakh Ten Thousand One Hundred And Six Only)	07.09.2026 & 03-09-2026
SCHEDULE OF PROPERTY : All that the piece and parcel of the RCC bearing H.No.6-4-180, on Plot No.13, in the land admeasuring 148.00 Sq.Yards and land admeasuring 226.00 total land admeasuring 374.00 Sq.yards or 314.16 Sq.Meters, in Sy.No.58, situated at Shivajinagar Locality, Karimnagar Town, Karimnagar Municipal Corporation, Karimnagar District and bounded as follows:- Boundaries:- East: 30 Feet Wide Road, West: Land of Erukali Rajaiah, North: E.Anjaiah Plot No.13/A, South: Plot No.14.				
2.	TCHIN0831000100152910, TCHHL0831000100144296, TCHIN0453000100225405, TCHIN0831000100231967, TCHHF0831000100232009 & TCHHL0831000100231241	Mrs Polepalli Janaki (Borrower) Mr S.Shanthi Bhushan Rao (Co borrower) Need Soft Technologies Private Limited (Co borrower)	As on 07-09-2026 an amount of Rs. 3,03,31,163/- (Rupees Three Crore Three Lakh Thirty One Thousand One Hundred And Sixty Three Only)	07.09.2026 & 03-09-2026
SCHEDULE OF PROPERTY : SCHEDULE OF PROPERTY – A : All that the piece and parcel of House bearing No.2-4-360, consisting of Ground and First Floors on Plot Nos.58 Part & Northern Portion in Open Plot, in Survey Nos.124, 128 Part and 102/2, admeasuring 176.08 Sq.Yds., or 147.20 Sq.Mtrs., situated at Snehapuri Colony, Nagole, Under G.H.M.C, L.B.Nagar Circle, Uppal Mandal, Ranga Reddy District., and bounded by: (R.C.C., Plinth area: 2435.92 Sft., i.e., in Ground Floor: 1217.96 Sft and in First Floor: 1217.96 Sft.,) Boundaries:- North :Plot No.56 & Land of Sai Rama Rao, South: Southern Part of Open Plot, East: 30' Wide Road, West: Plot No.58 Part, SCHEDULE OF PROPERTY – B : All that the piece and parcel of the House bearing NO.2-3-309/2, (PTI – 1030206026) on Plot Nos.1/B & 1/B Part, in Survey No.102/4, admeasuring 207 Sq.yds., or 173.05 Sq.Mtrs., Situated at Ward No.2, Block No.3, Sairamnagar, Nagole, Under G.H.M.C., Hayathnagar Circle, Uppal Mandal, Medchal-Malkajgiri District., Under S.R.O Uppal. Boundaries:- North: Plot No.1/A, South: 30' Wide Road, East: Nala, West: Neighbour's House & Land of K.Laxma Reddy.				

with further interest, additional Interest at the rate as more particularly stated in respective Demand Notices dated mentioned above, incidental expenses, costs, charges etc incurred till the date of payment and/or realization. If the said Obligor(s) shall fail to make payment to TCHFL as aforesaid, then TCHFL shall proceed against the above Secured Asset(s)/Immovable Property (ies) under Section 13(4) of the said Act and the applicable Rules entirely at the risk of the said Obligor(s)/Legal Heir(s)/Legal Representative(s) as to the costs and consequences.

The said Obligor(s)/Legal Heir(s)/Legal Representative(s) are prohibited under the said Act to transfer the aforesaid Secured Asset(s)/Immovable Property(ies), whether by way of sale, lease or otherwise without the prior written consent of TCHFL. Any person who contravenes or abets contravention of the provisions of the Act or Rules made thereunder shall be liable for imprisonment and/or penalty as provided under the Act.

Date: 10.09.2026 **Sd/- Authorised Officer**
Place: MUMBAI **For Tata Capital Housing Finance Limited**

SURANA TELECOM AND POWER LIMITED
SURANA GROUP
(CIN: L23209TG1989PLC010336)
Regd. Office: 2nd Floor, Surya Towers, Sardar Patel Road, Secunderabad, Hyderabad, Telangana, India, 500003. Tel: 040-91 40 27845119, 27841198,
Email: cs@surana.com; Website: www.suranatele.com

NOTICE
SPECIAL WINDOW FOR TRANSFER AND DEMATERIALISATION (DEMAT) OF PHYSICAL SECURITIES

NOTICE is hereby given that pursuant to SEBI Circular No. HO/38/13/11(2)2026-MIRSD-POD/3750/2026 dated 30 January 2026, a Special Window for Transfer and Dematerialisation ("demat") of Physical Securities will remain open for a period of one year from February 5, 2026 to February 4, 2027.

The above facility is only available for physical securities that were brought or sold prior to April 1, 2019 and allows their lodgement for transfer and demat as per SEBI guidelines.

Applicability Matrix:

Execution Date of Transfer Deed	Lodged for transfer Before April 01, 2019?	Original Security Certificate Available?	Eligible to lodge in the current window?
Before April 01, 2019	No (it is fresh lodgement)	Yes	✔
Before April 01, 2019	Yes (it was rejected/ returned earlier)	Yes	✔
Before April 01, 2019	Yes	No	✗
Before April 01, 2019	No	No	✗

Only those request(s) accompanied by original security certificate(s) along with duly executed transfer deed(s) and relevant supporting document(s) as prescribed in the SEBI Circular will be considered under this special window.

It may be noted that:
- ♦ Securities transferred under this facility shall be credited to the transferee only in his/her demat account;
- ♦ These Securities will be under mandatory lock-in for a period of one (1) year from the date of registration of transfer, and
- ♦ During the lock-in period such securities cannot be transferred/lien-marked or pledged.

The transferee shall be mandatorily required to submit the following documents: (a) Original Share Certificates; (b) Transfer Deed executed prior to 1 April 2019; (c) Proof of Purchase; (d) KYC Documents; (e) Latest Client Master List (CML) not older than two months, duly attested by the DP; and (f) Undertaking-cum-Indemnity (as per the prescribed format available on the Company's website), while lodging the documents for transfer with the Company/RTA.

Eligible shareholder(s) are requested to contact the Company or its Registrar and Share Transfer Agent (RTA) viz. KFin Technologies Ltd. at e-mail id einward.ris@karvy.com or their office address at Karvy Selenium, Tower-B, Plot No. 31 & 32, Financial district, Nanakramguda, Serilingampally, Mandal, Hyderabad, Telangana,500032. Tel. 040 - 67161526/67162222 or the Company at cs@surana.com for further assistance.

For SURANA TELECOM AND POWER LIMITED
Sd/-
MANGILAL NARENDER SURANA
MANAGING DIRECTOR

Date : 09.09.2026
Place : Secunderabad

ఎరువుల యాప్‌ను రద్దు చేయం

పారదర్శకంగా సబ్సిడీ ఎరువులు అందించడమే లక్ష్యం

సాంకేతిక సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నాం

మంత్రి తుమ్మల నాగేశ్వర రావు



హైదరాబాద్, సెప్టెంబర్ 9 (తెలుగుప్రభ) : యూరియా, ఇతర సబ్సిడీ ఎరువులు నిజమైన రైతులకు పారదర్శకంగా, అవసరమైన మేరకు అందించడమే లక్ష్యంగా తీసుకొచ్చిన యాప్‌ను ఎట్టి పరిస్థితుల్లోనూ రద్దు చేసే ప్రసక్తే లేదని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేశారు. యాప్ అమలులో ఎదురవుతున్న సాంకేతిక సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నామని, భవిష్యత్‌లో రైతులకు మరింత సులభంగా, సమర్థంగా సేవలు అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. బుధవారం శాసనమండలిలో ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం అడిగిన ప్రశ్నలకు మంత్రి తుమ్మల సమాధానమిచ్చారు. ఎరువుల అక్రమ తరలింపు, బ్లాక్‌మార్కెటింగ్, అవసరానికి మించి నిల్వ చేసుకోవడం వంటి సమస్యలను అరికట్టడంతోపాటు రైతులకు అవసరమైన మేరకు ఎరువులు అందించడమే యాప్ తీసుకురావడానికి ప్రధాన ఉద్దేశమని వివరించారు. ఈ విధానం సత్ఫలితాలను ఇవ్వడంతో దీని ఆధారంగా కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా అన్ని సబ్సిడీ ఎరువుల విక్రయాలను డిజిటల్ విధానంలోకి తీసుకురావడానికి 'ఫ్రేమ్‌వర్క్ ఫర్ ఫెర్టిలైజర్ సేల్ (ఎఫ్‌ఎఫ్‌ఎస్) యాప్‌ను ప్రవేశపెట్టిందన్నారు. స్మార్ట్‌ఫోన్లు లేని రైతులు కూడా ఎరువులు బుక్ చేసుకునేందుకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేశామని మంత్రి తెలిపారు. కామన్ సర్వీస్ సెంటర్ల ద్వారా రైతులు ఎరువులను బుక్ చేసుకోవచ్చన్నారు. గిడ్డంగుల నుంచి రిటైల్ విక్రయ కేంద్రాలకు ఎరువులను తరలించడానికి పట్టే సమయం, రసీదుల లెక్కింపు, స్టాక్ బదిలీ నమోదులు, ఈ – పోస్ సింక్రొనైజేషన్, నెట్‌వర్క్ కనెక్టివిటీ వంటి కారణాలతో కొన్ని సందర్భాల్లో డిజిటల్ స్టాక్, భౌతిక స్టాక్‌ల మధ్య తాత్కాలిక వ్యత్యాసాలు కనిపిస్తున్నాయని మంత్రి వివరించారు. ఈ సమస్యలను అధిగమించేందుకు జిల్లాల వారీగా స్టాక్ తనిఖీలు నిర్వహించాలని, డిజిటల్ రికార్డులు, భౌతిక నిల్వలను క్రమం తప్పకుండా సరిపోల్చాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. ఉద్దేశపూర్వకంగా ఎవరైనా అక్రమాలకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చామని చెప్పారు. పలువురు సభ్యులు యూరియా రైతులకు అవసరమైన సమయంలో అందుబాటులో ఉండటం లేదని సభ దృష్టికి తీసుకొచ్చారు. ఎరువులు బుక్ చేసుకోవడంలో ఇబ్బందులు, గ్రామీణ ప్రాంతాల్లో సిగ్నల్ సమస్యలు, సాంకేతిక ఇబ్బందుల కారణంగా రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సభ్యులు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో యాప్‌ను రద్దు చేయాలని కోరారు. దీనిపై స్పందించిన మంత్రి తుమ్మల.. యాప్‌ను ఎట్టి పరిస్థితుల్లోనూ రద్దు చేసే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. బ్లాక్‌మార్కెటింగ్‌ను అరికట్టడంతో పాటు ప్రభుత్వం అందించే సబ్సిడీ నిజమైన రైతుకు చేరాలనే ఉద్దేశంతో యాప్ విధానాన్ని తీసుకొచ్చామని మరోసారి స్పష్టం చేశారు. రాష్ట్రంలో ప్రస్తుతం యూరియా కొరత లేదని మంత్రి తుమ్మల స్పష్టం చేశారు. ప్రపంచవ్యాప్తంగా, ముఖ్యంగా పశ్చిమాసియాలో ఏర్పడిన యుద్ధ పరిస్థితుల కారణంగా యూరియా దిగుమతుల్లో కొన్ని అంతరాయాలు ఏర్పడి దేశానికి యూరియా చేరుకోని పరిస్థితులు ఎదురయ్యాయని తెలిపారు. అయినప్పటికీ కేంద్ర ప్రభుత్వంపై నిరంతరం ఒత్తిడి తెస్తూ రాష్ట్రానికి అవసరమైన యూరియాను తెప్పిస్తున్నామని చెప్పారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఎక్కడైనా రైతులు ఒకే రేటుకు యూరియాను కొనుగోలు చేసే విధంగా నియంత్రించామని మంత్రి తుమ్మల స్పష్టం చేశారు.

మట్టి గణపతినే పూజించాలి

పర్యావరణ పరిరక్షణకు మట్టి విగ్రహాల వినియోగం అవసరం

ఐ అండ్ పీఆర్ స్పెషల్ కమిషనర్ ముకుందరెడ్డి

హైదరాబాద్, సెప్టెంబర్ 9 (తెలుగుప్రభ): పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి వినాయక ప్రతిమలను పూజించాలని సమాచార పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ ముకుందరెడ్డి సూచించారు. సమాచార పౌర సంబంధాల శాఖ ఉద్యోగులకు ఉచితంగా మట్టి గణపతి ప్రతిమల పంపిణీ కార్యక్రమాన్ని బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ముకుందరెడ్డి మాట్లాడుతూ.. పండుగలను పర్యావరణ పరిరక్షణకు అనుగుణంగా బాధ్యతాయుతంగా జరుపుకోవాలని సూచించారు. జల వనరులను కాపాడుతూ, కాలుష్యాన్ని నివారించేందుకు మట్టి గణపతి ప్రతిమలనే పూజించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డైరెక్టర్ డీఎస్ జగన్‌తో పాటు పలువురు సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

SURANA SOLAR LIMITED

(CIN: L45200TG2006PLC051566)

SURANA GROUP

Regd Office: Plot No. 212/3 & 4, Phase II, IDA, Cherlapally, Hyderabad-500 051, Ph: 040 27845119, 27841198
e-mail: surana@surana.com, Website: www.suranasolar.com

ప్రకటన
భౌతిక సెక్యూరిటీల డిమెటీరియలైజేషన్ (డిమ్యాట్) మరియు బదిలీ కొరకు ప్రత్యేక విండో

ఈ నోటీసు ద్వారా తెలియజేయునది ఏమనగా తేది 30 జనవరి, 2026 నాటి సెబీ సర్క్యులర్ నెం. HO/38/13/11(2)2026-MIRSD-POD/3750/2026 ను అనుసరించి భౌతిక సెక్యూరిటీల యొక్క డిమెటీరియలైజేషన్ ("డిమ్యాట్") మరియు బదిలీ కొరకు ఫిబ్రవరి 5, 2026 నుండి ఫిబ్రవరి 4, 2027 వరకు ఒక సంవత్సరం కాల పరిమితితో ప్రత్యేక విండో తెరిచి ఉండును. పైన తెల్పిన సదుపాయం ఏప్రిల్ 1, 2019కు పూర్వం విక్రయించిన లేదా కొనుగోలు చేసిన భౌతిక సెక్యూరిటీల కొరకు మాత్రమే లభ్యమగును మరియు సెబీ మార్గదర్శకాల ప్రకారం డిమ్యాట్ మరియు బదిలీ కొరకు వారి దాఖలు అనుమతించబడదు.

వర్తించు మూల్యాంకనం:

ట్రాన్స్‌ఫర్ డీడ్ యొక్క అమలు లేది	ఏప్రిల్ 01, 2019 పూర్వం బదిలీ కొరకు దాఖలు చేసినవి?	ఒరిజినల్ సెక్యూరిటీ సర్టిఫికెట్ లభ్యత?	ప్రస్తుత విండోలో దాఖలుకు అర్హత ?
ఏప్రిల్ 01, 2019 పూర్వం	లేదు (ఇది తాజా దాఖలు)	అవును	✔
ఏప్రిల్ 01, 2019 పూర్వం	అవును (ఇది తిరస్కరించినది/కాని ఇంతకుపూర్వం తిరిగి వచ్చినది	అవును	✔
ఏప్రిల్ 01, 2019 పూర్వం	అవును	కాదు	✗
ఏప్రిల్ 01, 2019 పూర్వం	కాదు	కాదు	✗

ఈ ప్రత్యేక విండో క్రింద సెబీ సర్క్యులర్‌లో సూచించినట్లు తగిన సంబంధిత పత్రం (లు) మరియు అమలుచేసిన ట్రాన్స్‌ఫర్ డీడ్(లు) లతో పాటు ఒరిజినల్ సెక్యూరిటీ సర్టిఫికెట్(లు) ద్వారా జతపర్చిన వినతులు మాత్రమే పరిశీలించబడును.

గమనించవలసినది:

- ఈ సదుపాయం క్రింద బదిలీ అయిన సెక్యూరిటీలను బదిలీదారు అయిన అతడు / ఆమె డిమ్యాట్ ఖాతాలో మాత్రమే జమచేయవలెను.
- ఈ సెక్యూరిటీలు బదిలీ రిజిస్ట్రేషన్ తేదీ నుండి ఒకటి (1) సంవత్సరం కాలపరిమితితో తప్పనిసరిగా లాక్-ఇన్ క్రింద ఉండవలెను, మరియు
- లాక్-ఇన్ సమయంలో అట్టి సెక్యూరిటీలను బదిలీ చేత / అన్యాక్రాంతం - మార్క్ చేసి ఉండుట లేదా తనఖా పెట్టుట వంటి ఉండకూడదు.

బదిలీదారు ఈ క్రింది తెల్పిన డాక్యుమెంట్లను తప్పనిసరిగా దాఖలు చేయడం అవసరం: (ఎ) ఒరిజినల్ షేర్ సర్టిఫికెట్లు; (బి) 1 ఏప్రిల్ 2019కు పూర్వం అమలుపర్చిన ట్రాన్స్‌ఫర్ డీడ్; (సి) కొనుగోలు ధృవీకరణ; (డి) కెవైసి పత్రములు; (ఇ) డిపి ద్వారా అటెస్ట్ చేయించబడి ఇటీవలి క్లయింట్ మాస్టర్ జాబితా (సిఎంఎల్) రెండు నెలలకు మించి ఉండరాదు మరియు (ఎఫ్) కంపెనీ / ఆర్‌టిఎ వద్ద బదిలీ కొరకు డాక్యుమెంట్లు దాఖలు చేస్తున్న సమయంలో అండర్‌టేకింగ్ – సహిత -ఇండెమ్నిటీ (కంపెనీ వెబ్‌సైట్‌లో లభించునట్లు సూచించిన ఫార్మట్ ప్రకారం).

అర్హత గల వాటాదారు(లు)లను తదుపరి సహాయం కొరకు కంపెనీ లేదా రిజిస్ట్రార్ మరియు షేర్ ట్రాన్స్‌ఫర్ ఏజెంట్ (ఆర్‌టిఏ) అనగా కెఫిన్ టెక్నాలజీస్ లిమిటెడ్, ఇ-మెయిల్ ఐడి: einward.ris@karvy.com వద్ద లేదా వారి కార్యాలయ చిరునామా కార్వీ సెలినియం, టవర్-బి, ప్లాట్ నెం. 31 & 32, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, నానక్‌రాంగూడ, శేరిలింగంపల్లి మండలం, హైదరాబాద్, తెలంగాణ- 500032, టెలిఫోన్: 040-67161526/67162222 కు లేదా కంపెనీ యొక్క cs@surana.com కు సంప్రదించవచ్చును.

Date : 09.09.2026
Place : Hyderabad

For SURANA SOLAR LIMITED
Sd/-
MANGILAL NARENDER SURANA
DIRECTOR



ఈ20 పెట్రోల్‌తో వాహనాలకు ముప్పు లేదు

వాహనాలు దెబ్బతింటున్నాయన్న ప్రచారంలో వాస్తవం లేదు

రాష్ట్రంలో ఇప్పటివరకు ఒక్క ఫిర్యాదు కూడా రాలేదు

రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

హైదరాబాద్, సెప్టెంబర్ 9 (తెలుగుప్రభ): ఇథనాల్ కలిపిన ఈ20 పెట్రోల్ వినియోగంతో వాహనాలు దెబ్బతింటున్నాయన్న ప్రచారంలో వాస్తవం లేదని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. ఈ20 ఇంధనం వల్ల వాహనాలకు నష్టం జరుగుతోందంటూ వాహన యజమానులు, ఆటోమొబైల్ నిపుణుల నుంచి రాష్ట్ర రవాణా శాఖకు ఇప్పటివరకు ఎలాంటి ఫిర్యాదులు అందలేదని శాసనమండలిలో తెలిపారు. ప్రతికూల నివేదికలు లేనందున ప్రత్యేక మార్గదర్శకాలు లేదా నియంత్రణ చర్యలు చేపట్టే అవసరం లేదన్నారు. కేంద్ర పెట్రోలియం శాఖ సహాయ మంత్రి సురేశ్‌గోపీ సైతం జూలైలో లోక్‌సభలో ఇదే విషయాన్ని వెల్లడించారని పొన్నం పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా 20 కోట్లకుపైగా ద్విచక్ర వాహనాలు, 3 కోట్లకుపైగా పెట్రోల్ కార్లు ఇథనాల్ మిశ్రమ ఇంధనంతో నడుస్తున్నప్పటికీ, ఇంజిన్ వైఫల్యాలపై నిర్దిష్ట ఫిర్యాదులు రాలేదన్నారు. ఈ20లో అధిక తేమ, క్లోరైడ్ స్థాయిలతో సమస్యలు తలెత్తే అవకాశం ఉందని గతంలో సియామ్ పెట్రోలియం మంత్రిత్వ శాఖకు లేఖ రాసినా, మరింత ధ్రువీకరణ అవసరమంటూ దాన్ని ఉపసంహరించుకుంది. దీంతో ఈ20 ఇంధనంతో వాహనాలకు ముప్పు లేదన్న అభిప్రాయంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉన్నాయని మంత్రి తెలిపారు.

విద్యారంగ సంక్షోభంపై జోక్యం చేసుకోవాలి

రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయించాలి

సీఎం రేవంత్ ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలి

రాహుల్‌గాంధీకి బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు లేఖ

హైదరాబాద్, సెప్టెంబర్ 9 (తెలుగుప్రభ) : తెలంగాణ విద్యారంగ సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ తక్షణం జోక్యం చేసుకోవాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్‌రావు కోరారు. ఈ మేరకు బుధవారం ఆయన రాహుల్‌కు లేఖ రాశారు. సుమారు రూ.15 వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయించి, సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని డిమాండ్ చేశారు. బకాయిలతో దాదాపు 40 లక్షల మంది విద్యార్థులు, ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కళాశాలలు ధ్రువపత్రాలు ఇవ్వకపోవడంతో ఉన్నత విద్య, ఉద్యోగ అవకాశాలపై ప్రభావం పడుతోందన్నారు. ఫీజుల జాప్యంతో అధ్యాపకులు, సిబ్బందికి సగం జీతాలే అందుతున్నాయని పేర్కొన్నారు.

అరెస్టులు, లాఠీచార్జీలతో అణచివేస్తోంది

విద్యార్థుల సమస్యలపై బీజేపీ ఆందోళనలను ప్రభుత్వం అరెస్టులు, కేసులు, లాఠీచార్జీలతో అణచివేస్తోందని ఆరోపించారు. పాలిటెక్నిక్ కళాశాలల విలీనం, ఆయుష్ విద్యార్థుల స్టైపెండ్, మధ్యాహ్న భోజనం, వసతి గృహాలు, ఉపాధ్యాయుల వేతనాలు, పీఆర్‌సీ వంటి సమస్యలు కూడా పరిష్కరించాల్సి ఉందన్నారు. సమస్యలకు మరో రెండేళ్లు పడుతుందని సీఎం చెప్పడం సరికాదని విమర్శించారు. విద్యావ్యవస్థను గాడిలో పెట్టేందుకు రాహుల్‌గాంధీ జోక్యం చేసుకోవాలని రామచందర్‌రావు కోరారు.

అసెంబ్లీ తీరు జుగుప్సాకరం

కాంగ్రెస్, బీఆర్‌ఎస్ 'డూప్ ఫైటింగ్'

ప్రజా సమస్యలపై చర్చించాల్సిన సభలో వ్యక్తిగత దూషణలు

బీజేపీ రాజ్యసభ సభ్యుడు డా. కె. లక్ష్మణ్

హైదరాబాద్, సెప్టెంబర్ 9 (తెలుగుప్రభ): తెలంగాణ అసెంబ్లీ సమావేశాల తీరు అత్యంత జుగుప్సాకరంగా మారిందని బీజేపీ రాజ్యసభ సభ్యుడు డా. కె. లక్ష్మణ్ విమర్శించారు. ప్రజా సమస్యలపై చర్చించాల్సిన సభలో వ్యక్తిగత దూషణలు, బూతులతో హుందాతనాన్ని దిగజార్చుతున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం తన వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు 'డైవర్షన్ పాలిటిక్స్' చేస్తోందని, బీఆర్‌ఎస్ చౌకబారు పబ్లిసిటీ స్టంట్లకు పాల్పడుతోందని ఆరోపించారు. ఇరు పార్టీలు కుమ్మక్కై 'డూప్ ఫైటింగ్' చేస్తున్నాయని విమర్శించారు. ఎన్నికల సమయంలో ప్రకటించిన ఆరు గ్యారెంటీలు, 420 హామీల అమలుపై ప్రభుత్వం సమాధానం చెప్పాలని లక్ష్మణ్ డిమాండ్ చేశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు రూ.15 వేల కోట్లకు చేరాయని, నిరుద్యోగులకు ఉద్యోగాలు, భృతి, జాబ్ క్యాలెండర్ హామీలు అమలు కాలేదన్నారు. 22ఏ భూముల సమస్యపై స్పష్టత ఇవ్వాలని కోరారు. ప్రజా సమస్యలపై పోరాడుతున్న బీజేపీ నేతలపై కేసులు, లాఠీచార్జీలు చేయడం సరికాదన్నారు. రేవంత్‌రెడ్డి పాలన ఎమర్జెన్సీ నాటి ఇందిరాగాంధీ, పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ పాలనను తలపిస్తోందని ఆరోపించారు. అసెంబ్లీకి హాజరు కాకుండా ఫామ్‌హౌస్‌కే పరిమితమైన కేసీఆర్ వైఖరిని కూడా తప్పుబట్టారు. కాంగ్రెస్ 50 ఏళ్ల పాలన, బీఆర్‌ఎస్ పదేళ్ల పాలన, మోదీ ప్రభుత్వం తెలంగాణకు చేసిన అభివృద్ధిపై బహిరంగ చర్చకు బీజేపీ సిద్ధంగా ఉందని సవాల్ చేశారు. రాబోయే ఎన్నికల్లో రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

గ్రామ పంచాయతీలకు ఆర్థిక వెసులుబాటు

జాతీయ బ్యాంకుల్లోని సొంత నిధుల జమకు అవకాశం

పంచాయతీరాజ్ సవరణ బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టిన మంత్రి సీతక్క



హైదరాబాద్, సెప్టెంబర్ 9 (తెలుగుప్రభ): గ్రామ పంచాయతీల ఆర్థిక నిర్వహణను మరింత సులభతరం చేసి, స్థానిక అవసరాలకు నిధులను వేగంగా వినియోగించేలా ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. పంచాయతీరాజ్ చట్టం – 2018కు సవరణలు చేస్తూ రూపొందించిన బిల్లును పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క బుధవారం శాసనసభలో ప్రవేశపెట్టారు. ఈ బిల్లు ఆమోదం పొందితే గ్రామ పంచాయతీలు పన్నులు, ఫీజులు, ఇతర మార్గాల ద్వారా సమకూర్చుకునే సొంత ఆదాయ నిర్వహణ విధానంలో కీలక మార్పులు చోటుచేసుకోనున్నాయి. ప్రస్తుతం గ్రామ పంచాయతీల సొంత ఆదాయం ప్రభుత్వ ట్రెజరీలో జమ అవుతోంది. దీంతో స్థానిక అవసరాలకు అనుగుణంగా ఆ నిధులను వినియోగించుకోవడంలో కొంత జాప్యం ఏర్పడుతోందని ప్రభుత్వం భావిస్తోంది. ఈ సమస్యను అధిగమించేందుకు గ్రామ పంచాయతీల సొంత ఆదాయాన్ని సమీపంలోని జాతీయ బ్యాంకులో పంచాయతీ పేరిట ఉన్న ఖాతాలో నేరుగా జమ చేసుకునేలా చట్టంలో సవరణ చేయాలని ప్రభుత్వం ప్రతిపాదించింది. సవరణ బిల్లు అమల్లోకి వస్తే గ్రామ పంచాయతీలు తమ సొంత ఆదాయాన్ని స్థానిక అవసరాలకు అనుగుణంగా మరింత వేగంగా వినియోగించుకునే అవకాశం ఉంటుంది. పారిశుద్ధ్యం, వీధి దీపాలు, తాగునీటి సరఫరా, చిన్నపాటి మౌలిక వసతులు, గ్రామ నిర్వహణ వంటి అత్యవసర అవసరాలకు నిధులను త్వరితగతిన కేటాయించేందుకు వెసులుబాటు కలగనుంది. పంచాయతీల ఆర్థిక లావాదేవీలను బ్యాంకింగ్ వ్యవస్థ ద్వారా నిర్వహించడం వల్ల నిధుల జమ, ఉపసంహరణ, చెల్లింపులకు సంబంధించిన వివరాలు స్పష్టంగా నమోదు అవుతాయని ప్రభుత్వం భావిస్తోంది. దీంతో ఆర్థిక వ్యవహారాల్లో పారదర్శకత పెరగడంతో పాటు నిధుల వినియోగంపై పర్యవేక్షణ కూడా మెరుగుపడే అవకాశం ఉంది. గ్రామ పంచాయతీలు తమకు సమకూరే సొంత ఆదాయాన్ని గ్రామ ప్రాధాన్యతలు, స్థానిక అవసరాలకు అనుగుణంగా వినియోగించుకునేలా ఈ సవరణను రూపొందించినట్లు ప్రభుత్వం పేర్కొంటోంది.

కనీస వేతనాల పెంపుతో 1.10 కోట్ల మందికి లబ్ధి

73 కేటగిరీల కార్మికులకు సవరించిన వేతనాలు

కార్మికులను నాలుగు విభాగాలు, రాష్ట్రాన్ని మూడు జోన్లుగా విభజించాం

పెంచిన వేతనాలను తిరిగి తగ్గించడం కార్మిక వ్యతిరేక చర్య

మంత్రి వివేక్ వెంకటస్వామి



హైదరాబాద్, సెప్టెంబర్ 9 (తెలుగుప్రభ): రాష్ట్రంలోని కార్మికుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని కాంగ్రెస్ ప్రభుత్వం కనీస వేతనాలను గణనీయంగా పెంచిందని శక్తి, గనుల శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి తెలిపారు. సవరించిన కనీస వేతనాల ద్వారా రాష్ట్రవ్యాప్తంగా సుమారు 1.10 కోట్ల మంది కార్మికులకు ప్రయోజనం కలుగుతుందని వెల్లడించారు. బుధవారం శాసన మండలిలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానమిచ్చారు. కార్మికులను అన్‌స్కిల్డ్, సెమీ స్కిల్డ్, స్కిల్డ్, హైలీ స్కిల్డ్ అనే నాలుగు కేటగిరీలుగా విభజించినట్లు తెలిపారు. కనీస వేతనాల నిర్ణయం కోసం రాష్ట్రాన్ని మూడు జోన్లుగా విభజించామని వివరించారు. జోన్ 1లో మున్సిపల్ కార్పొరేషన్లు, జోన్ 2లో మున్సిపాలిటీలు, జోన్ 3లో గ్రామీణ, ఇతర ప్రాంతాలను చేర్చినట్లు మంత్రి పేర్కొన్నారు. గత పదేళ్ల బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో కనీస వేతనాల సవరణపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని వివేక్ విమర్శించారు. ప్రతి ఆరేళ్లకు కనీస వేతనాలను సవరించాల్సి ఉన్నప్పటికీ గత ప్రభుత్వం ఈ అంశాన్ని పట్టించుకోలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నోటిఫికేషన్లు జారీ చేసి, కనీస వేతనాల బోర్డును ఏర్పాటు చేసి పరిశ్రమల ప్రతినిధులు, సీఐఐ, కార్మిక సంఘాలతో చర్చించిన అనంతరం వేతనాలను సవరించినట్లు తెలిపారు. కోర్ ఏరియాలో రూ.10,900గా ఉన్న కనీస వేతనాన్ని రూ.14 వేలకు పెంచామని మంత్రి తెలిపారు. జోన్ – 2లో కనీస వేతనాన్ని రూ.15 వేలుగా, జోన్ – 1లో రూ.16 వేలుగా నిర్ణయించినట్లు చెప్పారు. మొత్తం 73 కేటగిరీలకు కొత్త కనీస వేతనాలను వర్తింపజేస్తూ ఉత్తర్వులు జారీ చేశామని వెల్లడించారు. కాంట్రాక్ట్ కార్మికులకు కూడా ప్రత్యేక ఉత్తర్వుల ద్వారా సవరించిన వేతనాలు వర్తిస్తాయని తెలిపారు. ఒకసారి నిర్ణయించిన కనీస వేతనాలు కార్మికుల హక్కుగా మారతాయని మంత్రి స్పష్టం చేశారు. తక్కువ వేతనాలు చెల్లిస్తున్న సంస్థలు తప్పనిసరిగా సవరించిన వేతనాలను అమలు చేయాలని సూచించారు. పెంచిన వేతనాలను తిరిగి తగ్గించడం కార్మిక వ్యతిరేక చర్య అని హెచ్చరించారు. ఇక్రిసాట్, డీమార్ట్‌లో కనీస వేతనాల అమలుపై వచ్చిన ఫిర్యాదులను పరిశీలించి చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు. డీమార్ట్‌కు నోటీసులు జారీ చేసి సవరించిన వేతనాలు అమలయ్యేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇక్రిసాట్‌లో జాయింట్ కమిషనర్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించి సమస్యను పరిష్కరిస్తామని చెప్పారు. రాష్ట్రంలో ఎక్కడైనా కనీస వేతనాల ఉల్లంఘనలు జరుగుతున్నట్లు గుర్తిస్తే కార్మిక శాఖ దృష్టికి తీసుకురావాలని సభ్యులను మంత్రి కోరారు.

జ్ఞాన భారతం మిషన్‌కు కార్యాచరణ

ప్రాచీన గ్రంథాలు, తాళపత్రాల సర్వే

డిజిటలైజేషన్‌పై ప్రభుత్వం దృష్టి

హైదరాబాద్, సెప్టెంబర్ 9 (తెలుగుప్రభ): దేశంలోని అపురూపమైన ప్రాచీన గ్రంథాలు, తాళపత్రాలు, మాన్యుస్క్రిప్టులు, ఇతర లిఖిత వారసత్వ సంపదను సర్వే చేసి, డాక్యుమెంటేషన్, పరిరక్షణ, డిజిటలైజేషన్ చేయాలనే లక్ష్యంతో కేంద్ర సాంస్కృతిక మంత్రిత్వ శాఖ చేపట్టిన జ్ఞాన భారతం మిషన్ (జీబీఎం) అమలుకు తెలంగాణ ప్రభుత్వం కార్యాచరణ ప్రారంభించింది. ఈ మేరకు బుధవారం అన్ని జిల్లాల కలెక్టర్లు, జిల్లా నోడల్ అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. పర్యాటక, సాంస్కృతిక, వారసత్వ శాఖల ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వాణీ ప్రసాద్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో విద్యాశాఖ ప్రత్యేక కార్యదర్శి వెంకటేష్ ధోత్రే, పర్యాటక శాఖ డైరెక్టర్ రంజిత్ నాయక్‌తో పాటు హెరిటేజ్ తెలంగాణ, నిథమ్, టీజీటీడీసీ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న విలువైన ప్రాచీన గ్రంథాలు, మాన్యుస్క్రిప్టులు, చారిత్రక లిఖిత సంపదను గుర్తించి వివరాలు నమోదు చేయడం, సంరక్షించడం, డిజిటలైజేషన్ చేయడంపై చర్చించారు. అలాగే జిల్లాల వారీగా పర్యాటక అభివృద్ధి, ప్రోత్సాహానికి సంబంధించిన వివిధ అంశాలను కూడా జిల్లా కలెక్టర్లు, సంబంధిత అధికారులతో చర్చించారు. ప్రతి జిల్లాకు ప్రత్యేకంగా ఉన్న పర్యాటక ఆకర్షణలు, చారిత్రక ప్రదేశాలు, సాంస్కృతిక వారసత్వం, సహజ వనరులను గుర్తించి వాటిని మరింత అభివృద్ధి చేసి పర్యాటకులకు చేరువ చేయాల్సిన అవసరంపై దృష్టి సారించారు.

జిల్లాల ప్రత్యేక పర్యాటక సామర్థ్యాన్ని గుర్తించి, దానికి అనుగుణంగా అభివృద్ధి, ప్రచార కార్యక్రమాలను చేపట్టడం ద్వారా తెలంగాణను మరింత ఆకర్షణీయమైన పర్యాటక గమ్యస్థానంగా తీర్చిదిద్దే దిశగా చర్యలు తీసుకోనున్నట్లు అధికారులు తెలిపారు.

162 గురుకుల కాలేజీల్లో ఈఏపీసెట్ కోచింగ్

నేటి నుంచే ప్రత్యేక శిక్షణకు శ్రీకారం

37 సీఓఈల్లో జేఈఈ, నీట్ కోచింగ్‌తో పాటు నాన్ – సీఓఈలకు విస్తరణ

ఆన్‌లైన్, వర్చువల్ విధానంలో నిపుణులతో శిక్షణ

గురుకులాల కార్యదర్శి శారద



హైదరాబాద్, సెప్టెంబర్ 9 (తెలుగుప్రభ): సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాసంస్థల సంస్థ (టీజీఎస్‌డబ్ల్యూఆర్‌ఈఐఎస్) పరిధిలోని 162 నాన్ – సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ (నాన్ – సీఓఈ) కళాశాలల్లో ఈఏపీసెట్ ప్రత్యేక కోచింగ్‌కు బుధవారం నుంచి శ్రీకారం చుట్టినట్లు గురుకులాల కార్యదర్శి కంభంపాటి శారద తెలిపారు. ఇప్పటి వరకు 37 సీఓఈల్లో అందిస్తున్న జేఈఈ, నీట్ శిక్షణతో పాటు ఈఏపీసెట్ కోచింగ్‌ను నాన్ – సీఓఈ సైన్స్ కళాశాలల విద్యార్థులకు విస్తరించినట్లు పేర్కొన్నారు. 2026 – 27 విద్యా సంవత్సర అకడమిక్ ప్రణాళికలో భాగంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు శారద వెల్లడించారు. నిష్ణాతులైన సబ్జెక్టు నిపుణులతో ఆన్‌లైన్, వర్చువల్ విధానంలో శిక్షణ అందిస్తామని, రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులందరికీ ఒకే స్థాయిలో నాణ్యమైన కోచింగ్ అందించడమే లక్ష్యమని తెలిపారు. ఇంజినీరింగ్, వ్యవసాయం, ఫార్మసీ తదితర కోర్సుల్లో ప్రవేశాలకు కీలకమైన ఈఏపీసెట్‌లో నాన్ – సీఓఈ విద్యార్థులు సైతం మంచి ర్యాంకులు సాధించేలా ప్రత్యేక శిక్షణ ఇస్తామని చెప్పారు. సీఓఈ విద్యార్థులతో సమానంగా పోటీ పరీక్షల్లో రాణించే అవకాశాలను కల్పించడమే ఈ కార్యక్రమం ఉద్దేశమన్నారు. ప్రభుత్వం, టీజీఎస్‌డబ్ల్యూఆర్‌ఈఐఎస్ కల్పిస్తున్న ఈ అవకాశాన్ని విద్యార్థులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని శారద సూచించారు. క్రమశిక్షణ, పట్టుదలతో చదివి మంచి ర్యాంకులు సాధించాలని ఆకాంక్షించారు. నాణ్యమైన ఉన్నత విద్య ద్వారా విద్యార్థులు జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించేలా చేయడమే గురుకుల విద్యావ్యవస్థ లక్ష్యమని ఆమె పేర్కొన్నారు.

BHAGYANAGAR INDIA LIMITED

(CIN: L27201TG1985PLC012449)

SURANA GROUP

Regd Office: Plot No.P-9/13(1) & P-9/14, IDA, Nacharam, Hyderabad – 500 076, Telangana, India.
Tel: 040-27152861, Email Id: cs@surana.com; website: www.bhagyanagarindia.com

ప్రకటన
భౌతిక సెక్యూరిటీల డిమెటీరియలైజేషన్ (డిమ్యాట్) మరియు బదిలీ కొరకు ప్రత్యేక విండో

ఈ నోటీసు ద్వారా తెలియజేయునది ఏమనగా తేది 30 జనవరి, 2026 నాటి సెబీ సర్క్యులర్ నెం. HO/38/13/11(2)2026-MIRSD-POD/3750/2026 ను అనుసరించి భౌతిక సెక్యూరిటీల యొక్క డిమెటీరియలైజేషన్ ("డిమ్యాట్") మరియు బదిలీ కొరకు ఫిబ్రవరి 5, 2026 నుండి ఫిబ్రవరి 4, 2027 వరకు ఒక సంవత్సరం కాల పరిమితితో ప్రత్యేక విండో తెరిచి ఉండును. పైన తెల్పిన సదుపాయం ఏప్రిల్ 1, 2019కు పూర్వం విక్రయించిన లేదా కొనుగోలు చేసిన భౌతిక సెక్యూరిటీల కొరకు మాత్రమే లభ్యమగును మరియు సెబీ మార్గదర్శకాల ప్రకారం డిమ్యాట్ మరియు బదిలీ కొరకు వారి దాఖలు అనుమతించబడదు.

వర్తించు మూల్యాంకనం:

ట్రాన్స్‌ఫర్ డీడ్ యొక్క అమలు లేది	ఏప్రిల్ 01, 2019 పూర్వం బదిలీ కొరకు దాఖలు చేసినవి?	ఒరిజినల్ సెక్యూరిటీ సర్టిఫికెట్ లభ్యత?	ప్రస్తుత విండోలో దాఖలుకు అర్హత ?
ఏప్రిల్ 01, 2019 పూర్వం	లేదు (ఇది తాజా దాఖలు)	అవును	✔
ఏప్రిల్ 01, 2019 పూర్వం	అవును (ఇది తిరస్కరించినది/కాని ఇంతకుపూర్వం తిరిగి వచ్చినది	అవును	✔
ఏప్రిల్ 01, 2019 పూర్వం	అవును	కాదు	✗
ఏప్రిల్ 01, 2019 పూర్వం	కాదు	కాదు	✗

ఈ ప్రత్యేక విండో క్రింద సెబీ సర్క్యులర్‌లో సూచించినట్లు తగిన సంబంధిత పత్రం (లు) మరియు అమలుచేసిన ట్రాన్స్‌ఫర్ డీడ్(లు) లతో పాటు ఒరిజినల్ సెక్యూరిటీ సర్టిఫికెట్(లు) ద్వారా జతపర్చిన వినతులు మాత్రమే పరిశీలించబడును.

గమనించవలసినది:

- ఈ సదుపాయం క్రింద బదిలీ అయిన సెక్యూరిటీలను బదిలీదారు అయిన అతడు / ఆమె డిమ్యాట్ ఖాతాలో మాత్రమే జమచేయవలెను.
- ఈ సెక్యూరిటీలు బదిలీ రిజిస్ట్రేషన్ తేదీ నుండి ఒకటి (1) సంవత్సరం కాలపరిమితితో తప్పనిసరిగా లాక్-ఇన్ క్రింద ఉండవలెను, మరియు
- లాక్-ఇన్ సమయంలో అట్టి సెక్యూరిటీలను బదిలీ చేత / అన్యాక్రాంతం - మార్క్ చేసి ఉండుట లేదా తనఖా పెట్టుట వంటి ఉండకూడదు.

బదిలీదారు ఈ క్రింది తెల్పిన డాక్యుమెంట్లను తప్పనిసరిగా దాఖలు చేయడం అవసరం: (ఎ) ఒరిజినల్ షేర్ సర్టిఫికెట్లు; (బి) 1 ఏప్రిల్ 2019కు పూర్వం అమలుపర్చిన ట్రాన్స్‌ఫర్ డీడ్; (సి) కొనుగోలు ధృవీకరణ; (డి) కెవైసి పత్రములు; (ఇ) డిపి ద్వారా అటెస్ట్ చేయించబడి ఇటీవలి క్లయింట్ మాస్టర్ జాబితా (సిఎంఎల్) రెండు నెలలకు మించి ఉండరాదు మరియు (ఎఫ్) కంపెనీ / ఆర్‌టిఎ వద్ద బదిలీ కొరకు డాక్యుమెంట్లు దాఖలు చేస్తున్న సమయంలో అండర్‌టేకింగ్ – సహిత -ఇండెమ్నిటీ (కంపెనీ వెబ్‌సైట్‌లో లభించునట్లు సూచించిన ఫార్మట్ ప్రకారం).

అర్హత గల వాటాదారు(లు)లను తదుపరి సహాయం కొరకు కంపెనీ లేదా రిజిస్ట్రార్ మరియు షేర్ ట్రాన్స్‌ఫర్ ఏజెంట్ (ఆర్‌టిఏ) అనగా కెఫిన్ టెక్నాలజీస్ లిమిటెడ్, ఇ-మెయిల్ ఐడి: einward.ris@karvy.com వద్ద లేదా వారి కార్యాలయ చిరునామా కార్వీ సెలినియం, టవర్-బి, ప్లాట్ నెం. 31 & 32, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, నానక్‌రాంగూడ, శేరిలింగంపల్లి మండలం, హైదరాబాద్, తెలంగాణ- 500032, టెలిఫోన్: 040-67161526/67162222 కు లేదా కంపెనీ యొక్క cs@surana.com కు సంప్రదించవచ్చును.

Date : 09.09.2026
Place : Hyderabad

For BHAGYANAGAR INDIA LIMITED
Sd/-
DEVENDRA SURANA
MANAGING DIRECTOR

SURANA TELECOM AND POWER LIMITED

(CIN: L23209TG1989PLC010336)

SURANA GROUP

Regd. Office: 2nd Floor, Surya Towers, Sardar Patel Road, Secunderabad, Hyderabad, Telangana, India, 500003. Tel: 040-91 40 27845119, 27841198,
Email: cs@surana.com; Website: www.suranatele.com

ప్రకటన
భౌతిక సెక్యూరిటీల డిమెటీరియలైజేషన్ (డిమ్యాట్) మరియు బదిలీ కొరకు ప్రత్యేక విండో

ఈ నోటీసు ద్వారా తెలియజేయునది ఏమనగా తేది 30 జనవరి, 2026 నాటి సెబీ సర్క్యులర్ నెం. HO/38/13/11(2)2026-MIRSD-POD/3750/2026 ను అనుసరించి భౌతిక సెక్యూరిటీల యొక్క డిమెటీరియలైజేషన్ ("డిమ్యాట్") మరియు బదిలీ కొరకు ఫిబ్రవరి 5, 2026 నుండి ఫిబ్రవరి 4, 2027 వరకు ఒక సంవత్సరం కాల పరిమితితో ప్రత్యేక విండో తెరిచి ఉండును. పైన తెల్పిన సదుపాయం ఏప్రిల్ 1, 2019కు పూర్వం విక్రయించిన లేదా కొనుగోలు చేసిన భౌతిక సెక్యూరిటీల కొరకు మాత్రమే లభ్యమగును మరియు సెబీ మార్గదర్శకాల ప్రకారం డిమ్యాట్ మరియు బదిలీ కొరకు వారి దాఖలు అనుమతించబడదు.

వర్తించు మూల్యాంకనం:

ట్రాన్స్‌ఫర్ డీడ్ యొక్క అమలు లేది	ఏప్రిల్ 01, 2019 పూర్వం బదిలీ కొరకు దాఖలు చేసినవి?	ఒరిజినల్ సెక్యూరిటీ సర్టిఫికెట్ లభ్యత?	ప్రస్తుత విండోలో దాఖలుకు అర్హత ?
ఏప్రిల్ 01, 2019 పూర్వం	లేదు (ఇది తాజా దాఖలు)	అవును	✔
ఏప్రిల్ 01, 2019 పూర్వం	అవును (ఇది తిరస్కరించినది/కాని ఇంతకుపూర్వం తిరిగి వచ్చినది	అవును	✔
ఏప్రిల్ 01, 2019 పూర్వం	అవును	కాదు	✗
ఏప్రిల్ 01, 2019 పూర్వం	కాదు	కాదు	✗

ఈ ప్రత్యేక విండో క్రింద సెబీ సర్క్యులర్‌లో సూచించినట్లు తగిన సంబంధిత పత్రం (లు) మరియు అమలుచేసిన ట్రాన్స్‌ఫర్ డీడ్(లు) లతో పాటు ఒరిజినల్ సెక్యూరిటీ సర్టిఫికెట్(లు) ద్వారా జతపర్చిన వినతులు మాత్రమే పరిశీలించబడును.

గమనించవలసినది:

- ఈ సదుపాయం క్రింద బదిలీ అయిన సెక్యూరిటీలను బదిలీదారు అయిన అతడు / ఆమె డిమ్యాట్ ఖాతాలో మాత్రమే జమచేయవలెను.
- ఈ సెక్యూరిటీలు బదిలీ రిజిస్ట్రేషన్ తేదీ నుండి ఒకటి (1) సంవత్సరం కాలపరిమితితో తప్పనిసరిగా లాక్-ఇన్ క్రింద ఉండవలెను, మరియు
- లాక్-ఇన్ సమయంలో అట్టి సెక్యూరిటీలను బదిలీ చేత / అన్యాక్రాంతం - మార్క్ చేసి ఉండుట లేదా తనఖా పెట్టుట వంటి ఉండకూడదు.

బదిలీదారు ఈ క్రింది తెల్పిన డాక్యుమెంట్లను తప్పనిసరిగా దాఖలు చేయడం అవసరం: (ఎ) ఒరిజినల్ షేర్ సర్టిఫికెట్లు; (బి) 1 ఏప్రిల్ 2019కు పూర్వం అమలుపర్చిన ట్రాన్స్‌ఫర్ డీడ్; (సి) కొనుగోలు ధృవీకరణ; (డి) కెవైసి పత్రములు; (ఇ) డిపి ద్వారా అటెస్ట్ చేయించబడి ఇటీవలి క్లయింట్ మాస్టర్ జాబితా (సిఎంఎల్) రెండు నెలలకు మించి ఉండరాదు మరియు (ఎఫ్) కంపెనీ / ఆర్‌టిఎ వద్ద బదిలీ కొరకు డాక్యుమెంట్లు దాఖలు చేస్తున్న సమయంలో అండర్‌టేకింగ్ – సహిత -ఇండెమ్నిటీ (కంపెనీ వెబ్‌సైట్‌లో లభించునట్లు సూచించిన ఫార్మట్ ప్రకారం).

అర్హత గల వాటాదారు(లు)లను తదుపరి సహాయం కొరకు కంపెనీ లేదా రిజిస్ట్రార్ మరియు షేర్ ట్రాన్స్‌ఫర్ ఏజెంట్ (ఆర్‌టిఏ) అనగా కెఫిన్ టెక్నాలజీస్ లిమిటెడ్, ఇ-మెయిల్ ఐడి: einward.ris@karvy.com వద్ద లేదా వారి కార్యాలయ చిరునామా కార్వీ సెలినియం, టవర్-బి, ప్లాట్ నెం. 31 & 32, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, నానక్‌రాంగూడ, శేరిలింగంపల్లి మండలం, హైదరాబాద్, తెలంగాణ- 500032, టెలిఫోన్: 040-67161526/67162222 కు లేదా కంపెనీ యొక్క cs@surana.com కు సంప్రదించవచ్చును.

Date : 09.09.2026
Place : Secunderabad

For SURANA TELECOM AND POWER LIMITED
Sd/-
MANGILAL NARENDER SURANA
MANAGING DIRECTOR